ప్రజాశక్తి
శుక్రవారం 27 జనవరి 2023
5
అనంతపురం

జెండా ఎగురవేసి గౌరవవందనం చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లా సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రజలతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులందరూ సమిష్టగా పని చేయనున్నట్లు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రగతి, అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అన్ని శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

- కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి
- పోలీస్‌పరేడ్‌లో జాతీయ పతాకావిష్కరణ
- ఆకట్టుకున్న శకటాలు
- ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రభుత్వమిస్తున్న ప్రతి పైసా పారదర్శకంగా అట్టడుగునున్న నిరుపేదలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ జిల్లా యంత్రాంగానికి సహకరమందివ్వాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొని పతాకావిష్కరణ అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సంక్షేమ అభివృద్ధి ఫలాలు పేదలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాను అగ్ర స్థానంలో నిలిపేందుకు అందరి తోడ్పాటు అవసరమని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. శాశ్వత భూ హక్కు పథకం కింద వెయ్యి కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెట్టి సర్వేలు నిర్వహిస్తోందని చెప్పారు. జిల్లాలో 503 గ్రామాలకుగానూ 105 గ్రామాలలో డ్రోన్ల ఫ్లే చేసినట్టు తెలిపారు. 61 గ్రామాలకు ఓర్ఐలు రాగా, 44 గ్రామలకు 13 నోటిఫికేషన్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. 1.44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ ఫ్లే చేసి 33199 ఎకరాలకు సంబంధించి పార్శెల్ మ్యాప్స్‌ను తయారు చేసినట్టు వివరించారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 29 ప్రభుత్వ శాలకు సంబంధించి 530 రకాల సేవను అందిస్తూ రాష్ట్రంలోనే జల్లా మొదటి స్థానంలో ఉందని వివరించారు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం ద్వారా 1587 రకాల పనులను గుర్తించి 1477 రకాల పనులను మంజూరు చేసినట్టు తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద జిల్లాలో రూ.272 కోట్లతో 70720 ఇళ్ల మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 7207 ఇళ్ల పూర్తి చేసినట్టు చెప్పారు. ఈ ఏడాది ఉగాది నాటికి 20086 ఇళ్ల పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనికి అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది గతంలో ఎన్నడూలేని విధంగా అధిక వర్షాలు పడ్డాయని చెప్పారు. తద్వారా భూగర్భ జలాలు 3.80 మీటర్ల పెరిగిందన్నారు. సాగునీటికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. హంద్రీనీవా ద్వారా జిల్లాకు 14.036 టిఎంసిల నీరు జిల్లాకు వచ్చిందన్నారు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా 28.30 టిఎంసిల నీరు ఇప్పటి వరకు జిల్లాకు వచ్చిందని చెప్పారు. నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అదే విధంగా విద్యా, వైద్యంతోపాటు సంక్షేమ శాఖల ద్వారా ఆయా సామాజిక తరగతలు అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం అందరి సహకారంతో అభివృద్ధి వైపు జిల్లా పురోగమిస్తోందన్నారు. మరింత ముందుకెళ్లేందుకు అందరి సహకారం తోడ్పాటు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామీణాభివద్ధి శాఖ శకటానికి మొదటి బహుమతి

శకటాల ప్రదర్శనలో గ్రామీణాభివద్ధి శాఖ శకటానికి ప్రథమ బహుమతి దక్కింది. విభిన్న వర్గాల గ్రామీణ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే అనేక పథకాలను స్పృశిస్తూ ఏర్పాటు చేసిన శకటానికి ప్రథమ బహుమతి దక్కడంపై డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖ, ఆహుడా సంస్థ ఏర్పాటు చేసిన శకటాల వరసగా రెండు, మూడు బహుమతులు దక్కించుకున్నాయి. డ్వామా, పంచాయతీ రాజ్, వైద్య మరియు ఆరోగ్య శాఖల శకటాలకు ప్రోత్సాహక బహుమతి దక్కింది. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన స్టాళ్లలో సర్వే మరియు భూరికార్డులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఉద్యాన శాఖలు స్టాళ్లు వరసగా మొదటి, రెండు, మూడు బహుమతులు దక్కించుకున్నాయి.

ఆకట్టుకున్న సాంస్కతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవ వేడుకలలో దేశభక్తి పెంపొందించే విధంగా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు చేసిన నత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో బుక్కరాయసముద్రం కేజీబీవీ పాఠశాలకు ప్రథమ బహుమతి దక్కింది. కూడేరు కేజీబీవీ, కురుగుంట కేజీబీవీలు వరసగా రెండు, మూడు బహుమతులు దక్కించుకున్నాయి. మిగిలిన పాఠశాల విద్యార్థులతో పాటూ కర్రసాము చేసిన కేఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరపున కుస్తీ ప్రదర్శన చేసిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు జారీ చేశారు.

అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

34 మంది జిల్లా ఉన్నతాధికారులకు, అత్యుత్తమ సేవలు అందించిన 360 మంది ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వ్యక్తిగతంగా ప్రశంశా పత్రాలు అందజేశారు. రోడ్డు ప్రమాదాలపై సమాచారం అందించిన ముగ్గురికి గుడ్ సమరిటన్ అవార్డును ప్రదానం చేశారు.

పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్

సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించిన చిన్నారులతో కలెక్టర్

గణతంత్ర దినోత్సవ వేడుకలను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న బాలోత్సవ కమిటీ నాయకులు

నేటి నుంచి పిల్లల పండుగ

- 'ఆర్ట్స్ కళాశాల మైదానంలో 'అనంత బాలోత్సవం'
- ఏర్పాట్లు సిద్ధం చేసిన నిర్వాహకులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంత బాలోత్సవం పేరుతో ఏటా నిర్వహించే పిల్లల పండుగ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఆర్ట్స్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగే ఈ బాలోత్సవంలో పిల్లలు ఆటపాటలతో సందడి చేయనున్నారు. కార్పొరేట్ విద్యలో నిత్యం పాఠ్యాంశ పుస్తకాలతో కుస్తీ పడుతూ ఆటపాటలకు దూరమై విద్యార్థులు మానసిక ఒత్తిడి లోనవుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల్లో మానసిక ఉల్లాసం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీయాలన్న ఉద్దేశంతో ఏటా అనంతపురం నగరంలో అనంత బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 'అనంత బాలోత్సవాల' పేరుతో పిల్లల పండుగను తలపించే విధంగా కార్యక్రమాలు గడిచిన మూడేళ్లుగా నిర్వహిస్తున్నారు. నాలుగోసారి ఈ ఏడాది ఇప్పుడు నిర్వహించనున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు అంటే ఈనెల 27, 28, 29వ తేదీల్లో నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈ అనంత బాలోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అకడకమిక్, కల్చరల్ కలిపి మొత్తం 60 రకాల ఈవెంట్స్ ఈ మూడు రోజుల కార్యక్రమాల్లో జరుగనున్నాయి. రోజుకు సుమారు రెండు వేల మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వందకుపైగా స్కూల్ పాల్గొనేందుకు ముందు కొచ్చాయి. మరికొన్ని స్కూళ్లు ముందుకొచ్చే అవకాశాలున్నట్టు నిర్వాహకులు చెబుతున్నారు. ఉదయం 10 గంటల నంచి సాయంత్రం ఐదు గంటలకు ప్రతి రోజూ ఈ బాలోత్సవ కార్యక్రమాలు ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగనున్నాయి.

మూడు కేటగిరిల్లో ఈ పోటీలు

60 రకాల ఈవెంట్స్ జరుగుతుండగా విద్యార్థుల్లోని శక్తి సామర్థ్యాల మేరకు మూడు కేటగిరిల్లో పోటీలు జరుగుతున్నాయి. ఇందులో ఒకటీ నుంచి ఐదవ తరగతి వరకు జూనియర్స్‌గానూ, ఆరు, ఏడు తరగతులు సబ్ జూనియర్స్, 8, 9, 10వ తరగతులు సీనియర్స్ కేటగిరిలో ఈ పోటీలు జరుగనున్నాయి. మూడు కేటగిరీలు కలిపి రోజుకు సుమారు రెండు వేల మంది విద్యార్థులు ఈ ఉత్సవంలో భాగస్వామ్యులయ్యే అవకాశ ముందని బాలోత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సావిత్రి, శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీల్లో ప్రధానంగా అకడమిక్‌గానూ, కల్చరల్‌గానూ రెండు రకాలైన అంశాలుండనున్నాయి.

మొదటి రోజు జరిగే కార్యక్రమాలు

అడకమిక్ : చిత్రలేఖనం, కార్టూన్, వ్యాస రచన, కథా విశ్లేషణ, వ్యాస రచన తెలుగు, దినపత్రిక పఠనం, మొమోర టెస్టు, స్పెల్ బి, సైన్సు ఎగ్జిబిషన్, బెస్ట్ ఫ్రం వేస్ట్.

కల్చరల్ : జానపద గీతాలపన, దేశభక్తి గీతాలాపన, లఘునాటిక, విచిత్ర వేషధారణ, ఫ్యాన్సీ డ్రస్ ఉండనున్నాయి.

ఏర్పాట్లను పరశీలించిన కమిటీ సభ్యులు

అనంత బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పిల్లల పండుగ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను అనంత బాలోత్సవ కమిటీ అధ్యక్షులు షమీమ్ షఫీవుల్లా, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి జిలాన్, సహాయ కార్యదర్శి వి.సావిత్రి, కమిటీ సభ్యులు శ్యామల, రాజేశ్వరి, హసీన గురువారం పరిశీలించారు.

మెడికల్ రెప్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రెప్రజెంటేటీవ్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివివిఎన్.ప్రసాద్ తెలిపారు. గురవారం నగరంలోని హెచ్ఎల్‌సి కెనాల్ వద్ద మెడికల్ రెప్స్ హాల్‌లో వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.సురేంద్ర, ఉప్రధాన కార్యదర్శి ఎం.మంజునాథ్, ఉపాధ్యక్షులు ప్రసన్న, రామసుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం.మంజునాథ్, సహాయ కార్యదర్శులు ఇసాక్, రామాంజనేయులు, కోశాధికారి జి.అమర్‌నాథ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సేల్స్ రెప్రజెంటేటీవ్స్ యూనియన్ మాజీ జాతీయ కార్యదర్శి ఏజి.రాజమోహన్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్, మాజీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మిదేవమ్మ సేవలు అమోఘం

కళ్యాణదుర్గం : మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మ సేవలు అమోఘమని వైసిపి నాయకులు చందనా శివాజీ, కెబి.శ్రీధర్ కొనియాడారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో లక్ష్మీదేవమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆమె సేవలను కొనియాడారు.

ప్రతిపక్షాలను హింసించే దుష్ట చట్టం జీవో-1

ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజాస్వామిక హక్కులను కాలరాయడంతోపాటు ప్రతిపక్షాలను హింసించేందుకే సిఎం జగన్ జీవో-1 వంటి దుష్ట చట్టాన్ని తీసుకొచ్చారని పలు పార్టీ నాయకులు విమర్శించారు. జీవో-1ను నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాతంత్రవాదులు గురువారం నగరంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ముందుగా జిల్లాకేంద్రంలోని జెడ్పీ ఎదురుగా ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సప్తగిరి సర్కిల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి రామ్‌భూపాల్, సిపిఐ కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఇతర పార్టీలు, ప్రజా, కార్మిక, కర్షక సంఘాలు, పౌర హక్కుల నాయకులు సభలు, సమావేశాలు, ర్యాలీలు తదితర నిరసనలు చేపట్టకూడదంటూ సిఎం జగన్ జీవో తీసుకురావడం బాధాకరమన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు నిలదీస్తున్న ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల నేతలను హింసించే రీతిలో వ్యవహరించడం బాధాకరమన్నారు. అంతేగాకుండా ప్రజాస్వామ్య వాదులను గహనిర్బంధాలు, అరెస్టులు చేయడమే కాకుండా ఎక్కడికక్కడ వారి కార్యక్రమాలను అడ్డుకోవడం జగన్ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. జగన్ తెచ్చిన దుష్ట జీవోను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నామన్నారు. జీవో-1ను హైకోర్టు సస్పెండ్ చేసిందన్నారు. దీంతో వైసిపి ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్లిందన్నారు. అక్కడా చుక్కెదురైందని ఎద్దేవా చేశారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం జీవో నెంబర్ వన్‌పై వైసిపి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించిందన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతి కార్యక్రమాన్ని సిఎం జగన్ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. వెంటనే ప్రభుత్వం జీవో-1ను ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాఫర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దాదాగాంధీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సరిపూటి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్, నగర ఒకటో కమిటీ కార్యదర్శి రామిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శ శివ, పరమేష్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు శివ, పరమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు, రమణ, నారాయణస్వామి, రాజేష్‌గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయిస్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్‌కుమార్, సంతోష్ కుమార్, నాయకులు అల్లీపీరా, శ్రీనివాసులు, రామాంజనేయులు, జయలక్ష్మి, కుర్మిద, మల్లికార్జున, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు శంకర్, టిడిపి నాయకులు మారుతీకుమార్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నగరంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు

రైతాంగాన్ని దగా చేసిన మోడీ

ట్రాక్టర్ ర్యాలీలో రైతుసంఘాల సమన్వయ సమితి నాయకులు

ర్యాలీ నిర్వహిస్తున్న రైతుసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను ప్రధాని నరేంద్ర మోడీ విస్మరించి రైతాంగాన్ని దగా చేశారని రైతుసంఘాల సమన్వయ సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు బిజెపి చేసిన మోసాన్ని నిరసిస్తూ రైతుసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు సంఘాల పోరాట సమన్వయ సమితి నాయకులు డి.జగదీష్, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, బాలరంగయ్య, చంద్రశేఖర్, నరసింహారెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం రాతపూర్వక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి అన్ని పంటలకూ మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు రైతులకు అందేలా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్ధత లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించకపోవడంతో జిల్లాలో రైతులు పంటలకు పెట్టుబడులు కూడా రాక సాగు గణనీయంగా తగ్గిందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తున్న మోడీ ప్రభుత్వం రైతుల పంట రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ సవరణ-2020 బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. రైతులపై బరాయించిన అక్రమ కేసులు రద్దు చేయాలన్నారు. కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. జిల్లాలో రైతుల పంటలను రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలులో చేయాలన్నారు ఈ సమస్యలపై కేంద్రం స్పందించకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘాల నాయకులు తరిమెల నాగరాజు, రంగారెడ్డి, రాజారామిరెడ్డి, పోతులయ్య, నల్లప్ప, రాయుడు, మధు, నారాయణస్వామి పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌గా కంభం చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఎంపిపిగా పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డిని మండల సచివాలయ కన్వీనర్‌గా నియమిస్తూ గురువారం ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. దీంతో తన ఎంపికకు సహకరించిన సిఎం జగన్, మంత్రి ఉషాశ్రీచరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా ప్రజల శ్రేయస్సుకోసం పని చేస్తామని తెలిపారు. కాగా చంద్రశేఖర్‌రెడ్డికి మండల శాఖ అధికారులు, సచివాలయ డిడిఒలు, సచివాలయ సిబ్బంది, నాయకులు, సర్పంచులు ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

అనంతపురం జిల్లాలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలుచోట్ల అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

గుత్తిలోని మదరసాలో జెండా ఎగురవేస్తున్న ముస్లిం సోదరులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, మేయర్ వసీం, పాలకవర్గ సభ్యులు మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు శాలువలు కప్పి సన్మానించారు. డిప్యూటీ మేయర్లు విజయభాస్కర్ రెడ్డి, వాసంతి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచిలలో..

అనంతపురం ఆదిమూర్తినగర్ నగర్‌లోని శ్రీ చైతన్య 9వ బ్రాంచి, స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ యందుగల శ్రీ చైతన్య బాలికల విద్యాసంస్థలలో, కోర్టు రోడ్డులోని చైతన్య పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగుర వేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. చిన్నారులు దేశభక్తి గీతాలు, సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. వసంత పంచమి వేడుకలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, డీన్‌లు, ప్రైమరీ ఇన్‌ఛార్జిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎజిఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో..

ఎజిఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పారిశుధ్య కార్మికుల చేత జెండా వందనం చేయించారు. ఇటీవల మురుగు కాలువ శుభ్రం చేస్తూ అందులో ఇరుక్కుని చనిపోయిన కార్మికుడి కుమారుడా శివ, పనినే దైవంగా భావిస్తూ పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న వృద్ధుడు ముసలప్ప చేతుల మీదుగా జెండా ఎగురవేయించి పాఠశాల సిబ్బంది ఆదర్శంగా నిలిచారు. డివిజన్ కార్పొరేటర్ అబూసాలెహా, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో..

అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పల్లెటూరి జానపద నృత్యాలు, కోలాటం పాటలతో విద్యార్థులు అలరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రాజు, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్, యూనిట్ 2 ఆఫీసర్ రమాదేవి, అధ్యాపకులు ఓబిరెడ్డి, ఫిరోజా, శాంతి, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో..

విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు షేక్ రియాజుద్దీన్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి భరత్, సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్, వైస్ ఛైర్మన్ దీప్‌కిరణ్ రెడ్డి, అధ్యక్షురాలు దివ్యతేజ, కార్యదర్శి నందిత, సభ్యులు రేణుక, నూర్జహాన్, భువనేశ్వరి, ఎన్ఎస్ఎస్ రాష్ట్ర ఉత్తమ వాలంటీర్ అవార్డు గ్రహీత మారుతి తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ పాఠశాలలో..

స్థానిక ఆజాద్ నగర్‌లోని నవభారత్ పాఠశాలలో కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు క్రిష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుత్తి : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, కమిషనర్ శరత్‌చంద్ర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జి.విశాలాక్షి, ఎంపీడీవో చిత్రా శ్రీనివాసులు, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్.మహబూబాషా, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద డిఇఇ జివి.రాజ్ కుమార్, ఏపీ రాష్ట్ర పెన్షనర్ల సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు కె. అబూబకర్, అదనపు కార్యదర్శి జె.కుల్లాయిబాబు, గుత్తి అనంతపురం రోడ్డులో ఉన్న మదరసా ఆవరణలో సఫా బైతుల్ మాల్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హక్, సీనియర్ పాత్రికేయుడు తన్నీరు శ్రీనివాసులు, లోకో రైల్వే డీజిల్ షెడ్‌లో సీనియర్ డిఎన్ఇ యు.రమేష్, గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్దవడుగూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఈరమ్మ, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖరరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుళ్లాయిస్వామి, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో మల్లీశ్వరి, ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాధికారి రాముడు, బాలుర, బాలికల వసతి గృహాల్లో వార్డెన్లు సంజీవరాయుడు, ఉమాదేవి జాతీయ జెండాను ఎగురవేశారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం, తహశీల్దారు కార్యాలయంలో ఎంపీపీ దాసరి సునీత, సర్పంచి పార్వతి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భాస్కర్, వైసిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉరవకొండ, విడపనకల్లు మండల కేంద్రాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేశారు. వివిధశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శింగనమల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. గుమ్మేపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచి దేగల లలితమ్మ, దేగల కృష్ణమూర్తి మువ్వన్నెల జెండానున ఎగురవేశారు. పంచాయతీ కార్యదర్శి రఫీ, గోపిరెడ్డి, అరుణ్, పురుషోత్తం, నరేష్, నవీన్, ప్రధానోపాధ్యాయులు కులశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దేగల లక్షమయ్య, ఆదిరెడ్డి సూర్యనారాయణ, అమర్‌నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు షర్మిల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, స్థానిక పిహెచ్‌సిలో డాక్టరు కళ్యాణ్ కుమార్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎఒ ఆంజనేయులు, మౌర్య స్కూల్లో కరస్పాండెంట్ ఆంజనేయులు జెండా ఎగురవేశారు.

పుట్లూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐ వేణుగోపాల్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యోగానందరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు శ్రీవాణి జెండా ఎగురవేశారు.

నార్పల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైసీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివాకర్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఇఒ కృష్ణయ్య, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎఒ ముస్తఫా, బొందలవాడ గ్రామ సచివాలయంలో ఉప సర్పంచి ఆలం వెంకట నరసానాయుడు జెండా ఎగురవేశారు. జడ్పీ వైస్ ఛైర్మన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరరావు, సర్పంచి సుప్రియ, ఉపసర్పంచి శ్రీరాములు, ఈవోఆర్డీ లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు, సబ్‌స్టేషన్ నందు ఎంపీపీ హేమలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కొండన్న, ఈవోఆర్డీ సత్తిబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి వరలక్ష్మి, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ కొండయ్యను ఉత్తమ వార్డు వరించింది. ఈమేరకు గురువారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టరస్త్ర నాగలక్ష్మి నుంచి కొండయ్య ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎంపిడిఒ ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల ఇఒఆర్‌డి రఘురామ్‌రావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్, ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతిగృహం అధికారి శ్రీనివాసులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈమేరకు గురువారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ నాగలక్ష్మి వారికి అవార్డులు అందజేశారు. కాగా మండలంలోని ఆరోగ్య కేంద్రంలో అత్యధికంగా కాన్పులు చేసి జిల్లాలోనే రెండో స్థానం సంపాదించుకున్న విషయం తెలిసిందే. దీంతో డాక్టర్ రాజకుమార్, రాజేష్‌కుమార్ చేసిన సేవలను గుర్తించి అవార్డు అందజేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అలాగే హాస్టల్లో విద్యార్థులకు ఉత్తమ సేవలో అందించినందుకు ఎస్సీ హాస్టల్ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసులకు అవార్డు అందజేశారు.

రాయదుర్గం : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దివాకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విప్ కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వార్డు సభ్యులు శారద, డిష్ గోవింద, ఫక్రుద్దీన్, దేవరాజ్, శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ రామమూర్తి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్రయాదవ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మాధవరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం డీఎస్పీ బీ.శ్రీనివాస్ సేవలు అభినందనీయమని కలెక్టర్ నాగలక్ష్మి కొనియాడు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో డీఎస్పీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవా పతకం అందుకున్న డీఎస్పీకి స్థానిక సీఐలు తేజామూర్తి, శ్రీనివాస్, యుగంధర్, ఎస్ఐలు నాగమధు, శివ, పరశురాముడు, ఎఎస్ఐలు సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న డీఎస్పీ బి.శ్రీనివాస్

బొమ్మనహాల్ : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో షకీలాబేగం, మండల విద్యా కార్యాలయంలో ఎంఇఒ తిమ్మప్ప, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీలక్ష్మి, పశువైద్య అధికారి వెంకటరెడ్డి, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ కార్యాలయం, హెచ్ఎల్‌సి, విద్యుత్, ఐకెపి కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

పలువురికి అవార్డులు

బొమ్మనహాల్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్ఐ శివ ఉత్తమ అవార్డు అందుకున్నారు. అలాగే గోవిందవాడ సచివాలయం వెల్ఫేర్‌కు కూడా అవార్డు వచ్చినట్లు ఎంపిడిఒ షకీలాబేగం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈసారి మండలానికి రెండు ఉత్తమ అవార్డు వచ్చినట్లు తెలిపారు. అవార్డుల పొందిన వారిని అభినందించారు. అలాగే తహశీల్దార్ శ్రీనివాసులు, విద్యాధికారి తిమ్మప్ప, వ్యవసాయ అధికారి అహ్మద్‌బాషా, ఆసుపత్రి డాక్టర్లు, పలు ప్రభుత్వ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

బుక్కరాయసముద్రంలో..

నవభారత్ స్కూల్లో రిపబ్లిక్‌డే వేడుకలు

నిరంకుశ పాలనను సమిష్టిగా ఎదుర్కొందాం

ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తోన్న వైసిపి ప్రభుత్వాన్ని సమిష్టిగా ఎదుర్కొందామని ప్రతిపక్ష పార్టీల నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, పిపిఐ, టిడిపి, జనసేన, బిఎస్‌పి, సంచార జాతుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, టిడిపి నాయకులు అనిల్‌కుమార్, బీఎస్పీ నాయకులు శ్రీనివాసరాజు, జనసేన నాయకులు వరుణ్, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష పార్టీలు జనంలోకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. ఐతే రాష్ట్ర ప్రభుత్వం రాజ్యంగ హక్కులను కాలరాస్తూ జీవో 1 తెచ్చిందన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి అహాన్ని విడనాడి ప్రజారంజక పాలన సాగించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఎం నాయకులు మారుతి ప్రసాద్, జగ్గలి రమేష్, టిడిపి నాయకులు అనిల్‌కుమార్ గౌడ్, ఫజుల్, ఆటో ఖాజా, మాజీ కౌన్సిలర్లు ఆమ్లెట్ మస్తాన్, హనుమంతు, బిఎస్‌పి నాయకులు శ్రీనివాసరాజు, ఆలం నవాజ్, జనసేన నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు

కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నార్పల

రిపబ్లిక్ డేను పురస్కరించుకుని బొందలవాడ గ్రామంలో పారిశుధ్య కార్మికులకు వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలం వెంకట నరసానాయుడు, వార్డు మెంబర్లు, చంద్రమౌళి, బాబు, ఎంపిటిసి శ్రీరాములు, గ్రేడ్ 6 సెక్రెటరీ అనిల్, సునీల్, శంషాద్ బేగం, మీనా, ఎఎన్ఎం చంద్రకళ, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ పాదయాత్ర

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పెద్దవడుగూరు మండలం కాశేపల్లి గ్రామం నుంచి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ పాదయాత్రను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలో ఉన్న సుంకులమ్మ, ముత్యాలయ్య ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోకి పాదయాత్రగా వస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డికి వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాశేపల్లి నుంచి గుత్తి అనంతపురం, కొత్తపల్లి, విరుపాపురం, ఆవులాంపల్లి వరకు మొదటి రోజు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకరరెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డు ఛైర్మన్ హరినాథరెడ్డి, నాయకులు శేషానందరెడ్డి, వెంకటస్వామి గౌడు, రామచంద్రా రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, నాగరాజు, సుబ్బారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

విద్యాసామగ్రి అందజేస్తున్న దృశ్యం

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎపిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలను గురువారం నాడు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆ సంఘం ఆధ్వర్యంలో అనంతపురం సాంఘిక సంక్షేమ వసతి గహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఎస్‌డబ్ల్యూఒ దామోదర్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు భవానీ రవికుమార్, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేష్, వార్డెన్లు నాగేశ్వర్ రెడ్డి, సూర్య ఆంజనేయులు పాల్గొన్నారు.

పుట్లూరు : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సూరేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచి రాజేశ్వరి ఆధ్వర్యంలో గురువారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచి రాజేశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవడం కోసం ఎంతో చేస్తున్నాడన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుత్తి

తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషాకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన తహశీల్దారు మహబూబ్‌బాషాకు అవార్డు అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం అనంతపురంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దారును పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.

పుట్లూరు : స్థానిక పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ కలెక్టరు నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అదుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనను అభినందించారు.

నార్పల : నార్పల ఎంపీడీవో దివాకర్, ఈవోఆర్డీ లక్ష్మీనరసింహ, ఏపీవో ఓబన్న, సీనియర్ ఫీల్డ్‌అసిస్టెంట్ శివశంకర్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. అనంతపురం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా వీరు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. తహశీల్దారు కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న నీలకంఠ కుమార్ కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న గుత్తి తహశీల్దారు మహబూబ్‌బాషా

అవార్డు అందుకుంటున్న ఉరవకొండ కానిస్టేబుల్ వెంకటప్రసాద్

ఉరవకొండ : ఉరవకొండ యుపిఎస్, సర్కిల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన పలువురు కానిస్టేబుళ్లు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ చేతుల మీదుగా గురువారం పురస్కారాలు అందుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, ఉరవకొండ అర్బన్ కానిస్టేబుల్ కులశేఖర్‌రెడ్డి, రూరల్ స్టేషన్ కానిస్టేబుల్ ఓబులేసు కలెక్టరు చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అంకిత భావంతో పనిచేస్తూ పలు నేరాలను అదుపు చేయడంతో పాటు రక్షణ క్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి ప్రశంసాపత్రాలను అందచేశారు. సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తమకు ప్రశంసాపత్రాలు రావడం ఆనందంగా ఉందన్నారు. విధుల పట్ల బాధ్యతను మరింత పెంచాయన్నారు. నియోజకవర్గంలో విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వి.వెంకటప్రసాద్ డిజిపి నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. గురువారం విజయవాడలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఇంటెలిజెన్స్ డిజిపి రామాంజనేయులు, ఎస్పీ సత్యయేసుబాబు ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటప్రసాద్ డీజీపీ, ఎస్పీలకు కృతజ్ఞతలు తెలిపారు. తన సేవలను గుర్తించి ప్రశంసాపత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

ప్రశంసాపత్రాలతో ఉరవకొండ కానిస్టేబుళ్లు

అనంతపురంలో ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఉద్యోగులు

లోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలని పూజలు

ప్రజాశక్తి-అనంతపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని ఆపార్టీ బీసీసెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో అనంతపురం ఫస్ట్ రోడ్డు శివాలయంలో గురువారం పూజలు చేశారు. దేవాలయం ఎదుట 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు నరకయాతన పడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఇసుకను దూరం చేసి భవన నిర్మాణ కార్మికులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. తమ ఆదాయం కోసం నకిలీ మద్యాన్ని అమ్ముతూ ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారని తెలిపారు. అన్నా క్యాంటీన్లను మూసివేసి నోటికాడ ముద్దను నేలపాలు చేశారన్నారు. జగనన్న కాలనీలు అంటూ పేదలకు గూడు కట్టించడంలో ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ద్రోహం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దలవాయి పెద్దమారెప్ప, బీసీసెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, తెలుగు మహిళ జిల్లా నాయకురాలు దలవాయి రమాదేవి, పుల్లన్న, బాల అంకన్న, దలవాయి కుమార్, వెంకటేశు , కదిరప్ప, గోసుల సుబ్బయ్య, నాగేంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆలయం ఎదుట టెంకాయలు కొడుతున్న టిడిపి నాయకులు